# ఆదరించండి.. సమస్యలను పరిష్కరిస్తా



భువనగిరి కలెక్టరేట్ : తుక్కాపురంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్, పక్కన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

- అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి
- బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్
- నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

భువనగిరి కలెక్టరేట్, మే 8 : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో అభ్యర్థుల్లో తాను ఎంతో సౌమ్యుడిని అని, తనను గెలిపిస్తే ప్రజలకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ అన్నారు. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని కోరుతూ బుధవారం మండలంలోని అనంతారం, హన్మాపురం, బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, కూనూరు, చందుపట్ల, వీరవెల్లితుక్కాపురం, గౌస్‌నగర్, ఎర్రంబల్లి, బొల్లేపల్లి, సూరేపల్లిలో ప్రచారాలు, ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు పూర్తిగా విస్మరించిందన్నారు. కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణకు ప్రస్తుత తెలంగాణకు ఎంతో వ్యత్యాసం ఉందని తెలిపారు. అసమర్థుడు రాజ్యాన్ని పాలిస్తే రాజ్యంలోని ప్రజలకు ఎన్ని కష్టాలు వస్తాయో తెలియజెప్పిన దుర్మార్గపు సీఎం రేవంత్‌రెడ్డి అని మండిపడ్డారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న వ్యక్తి రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘనాపాటి అని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై వాణి వినిపించాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, జిల్లా నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి, అతికం లక్ష్మీనారాయణగౌడ్, నల్లమాసు రమేశ్‌గౌడ్, చందుపట్ల రాజేశ్వర్‌రావు, బల్గూరి మధుసూదన్‌రెడ్డి, కేశవపట్నం రమేశ్, అబ్బగాని వెంకట్‌గౌడ్, ర్యాకల శ్రీనివాస్, సిలువేరు ఏసు, కంచి మల్లయ్య, నీల ఓంప్రకాశ్‌గౌడ్, కంకల కిష్టయ్య, సిలువేరు మధు, కస్తూరి పాండు, కొండల్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి : రమేశ్

మోత్కూరు : మాయ మాటలతో మోసం చేసిన కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ మోత్కూరు మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పనకబండలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొండ సోంమల్లు, విష్ణు, బత్తిని తిరుమలేశ్, లోతుకుంట స్వామి, బుచ్చయ్య, ధనుంజయ్య, యాదగిరి పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం, జామచెట్లబావిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, పురుగుల మల్లయ్య, మల్లం అనిత, మర్రి అనిల్‌కుమార్, దబ్బేటి శైలజ, ఇంద్రజ్యోతి పాల్గొన్నారు.

### పల్లెపల్లెనా బీఆర్ఎస్ ప్రచారం

ఆలేరు రూరల్ : క్యామ మల్లేశ్ గెలుపు కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బక్క రాంప్రసాద్, నాయకులు జంగ స్వామి, మామిడాల అంజయ్య, అన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, నీల మురళి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, రాజాపేట పట్టణాధ్యక్షుడు బెడిద వీరేశం, నాయకులు కాకల్ల ఉపేందర్, సట్టు తిరుమలేశ్, సందిల భాస్కర్‌గౌడ్, రేగు సిద్ధులు, ఎర్రగోకుల జశ్వంత్, చింతల దాసు, చెల్మిడి వెంకటేశ్, చింతల కోటయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : కొరటికల్, రాఘవాపురంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, నాయకులు భిక్షపతి, ఇంద్రారెడ్డి, ఎంపీటీసీ కవిత, అరుణ, కోరె వెంకన్న, పురుషోత్తంరెడ్డి, సైదులు, సత్తయ్యగౌడ్, విజయ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంతోపాటు కొండాపురంలో నిర్వహించిన ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, ఎండీ యాకూబ్, వెంకటేశం పాల్గొన్నారు.

బీబీనగర్ : నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నలభై ఏండ్ల నరకం చూపుతుందని రైతు బంధు సమితి మాజీ కో ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నంపట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కసగాని ఆంజనేయులుగౌడ్, కృష్ణయాదవ్, బాల్‌రెడ్డి, కృష్ణగౌడ్, రాములు, బాలనర్సింహ, భిక్షపతి, శ్రీశైలం, సత్తిరెడ్డి, రాజిరెడ్డి, బాలరాజు, జగన్, మహేశ్, రాములు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 9,10,11 బూత్‌లలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశ్‌గౌడ్, శ్రీరాములు, ఖదీర్, బాలరాజు, మల్లేశ్, బాలకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీను, చండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జగన్‌నాయక్, చిత్రసేనారెడ్డి, శ్రీరాములు, నరేశ్, స్వామి, లింగస్వామి, సంపత్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని జనంపల్లిలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మల్లేశం, ఎంపీటీసీ సుధీర్‌బాబులు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గానికి చెందిన క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య, నాయకులు ఉపేందర్‌రెడ్డి, నరేందర్, రాజిరెడ్డి, సైదులు, నారాయణ, లింగయ్య, సైదులు, సంపత్, అంజయ్య, నర్సింహ, మల్లేశ్ పాల్గొన్నారు.

వలిగొండ : బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు రెడ్లరేపాక, వేములకొండ, వెల్వర్తి గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్, కొనపురి కవిత, పనుమటి మమత, పల్సం రమేశ్, ఐటిపాముల సత్యనారాయణ, కాసుల మధు, కొండూరి వెంకటేశం, మహమ్మద్ జాని, మారయ్య, కృష్ణ, వెంకన్న, సందీప్, పాండరి, రాంరెడ్డి, శంకర్‌గౌడ్, కృష్ణ, సుమన్‌గౌడ్, సందీప్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలం, పట్టణ కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచారు. కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, నాయకులు బండి మహేశ్, తంతరపల్లి శ్రీనివాస్, బండి రాము, తంతరపల్లి కిరణ్, రాజు, మల్లేశ్, బాబు పాల్గొన్నారు.



భువనగిరి కలెక్టరేట్ : బస్వాపురంలో ప్రచారం అనంతరం నిర్వహించిన సమావేశానికి హాజరైన మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు



మోత్కూరు : పనకబండలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాజాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూర్(ఎం) కొరటికల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



తుర్కపల్లి : కొండాపురంలో వృద్ధులను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



బీబీనగర్ : అన్నంపట్లలో...



చౌటుప్పల్ : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



సంస్థాన్‌నారాయణపురం : ఉపాధి హామీ కూలీలను ఓటు అడుగుతున్న చండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జగన్‌నాయక్



రామన్నపేట : జనంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వలిగొండ : ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు



ఆలేరు రూరల్ : కొలనుపాకలో..



భూదాన్‌పోచంపల్లి : ఎనిమిదో వార్డులో...

# అకాల వర్షం.. అన్నదాత ఆగం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే అంటున్న బాధితులు

చౌటుప్పల్/బొమ్మలరామరం/భూదాన్‌పోచంపల్లి/చౌటుప్పల్ రూరల్, మే 8 : మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు అయ్యింది అన్నదాత పరిస్థితి. మొన్నటి దాకా సాగునీటి కష్టాలతో పంటలను కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులు పడిన రైతులు.. తీరా పంట చేతికొచ్చిన తర్వాత అకాల వర్షం నిండా ముంచింది. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ప్రభుత్వ నిర్లక్ష్యంగా మూలంగా సకాలంలో కొనకపోవడంతో ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యాన్ని తూకం వేయడంలో జాప్యం జరుగడంతోనే ఈ పరిస్థితి దాపురించిందని, దీనికి తోడు హమాలీల కొరత, మిల్లుల వద్ద లారీలు ఆగిపోవడంతోనే నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. అకాల వర్షానికి చౌటుప్పల్, బొమ్మలరామారం, భూదాన్‌పోచంపల్లి, చౌటుప్పల్ రూరల్ మండలాల్లోని కొనుగోలు సెంటర్లలో ధాన్యం తడిసిపోయింది. బొమ్మలరామారం మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మైలారం, మేడిపల్లి, నాగినేనిపల్లి, హాజీపూర్, బొమ్మలరామారం, రాంలింగంపల్లి, జలాల్‌పూర్, చీకటిమామిడి, చౌదర్‌పల్లి, మర్యాల, పీజీతండాలో ఇప్పటి వరకు 72 వేల ధాన్యం బస్తాలను మిల్లుకు తరలించారు.ఇంకా 78వేల ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయాయి. మంగళవారం కురిసిన వర్షానికి బస్తాలపై ఉన్న పట్టాలు ఎగిరిపోవడంతో110 బస్తాలు తడిసిపోయాయి. భూదాన్‌పోచంపల్లి మండలంలో మూడు రోజుల నుంచి ధాన్యం కాంటా వేయకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. మండలంలో బుధవారం వరకు 8వేల బస్తాలు కొనుగోలు చేయగా ఇంకా 25వేల బస్తాలకు పైగా ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. చౌటుప్పల్ మండలంలో అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నకొండూరు గ్రామానికి చెందిన చెక్క పద్మ ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి నెల అవుతున్నా ఇంకా తూకం వేయలేదని, తూకం వేస్తే అకాల వర్షం నుంచి బాధలు తప్పేవని పేర్కొన్నారున. మండలంలోని 14 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బుధవారం నాటికి కేవలం 1,01,400 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం గమనార్హం.

### కొనుగోళ్లు నిలిచిపోయినయ్



లారీలు రాకపోవడంతో మూడు రోజులుగా మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లు జరుగలేదు. అధికారులు మొక్కుబడిగా వచ్చి పోతుండ్రు. ధాన్యం మాత్రం కొంటలేరు. ధాన్యం లోడుతో వెళ్లిన లారీలు మిల్లుల వద్ద వెంటనే ఖాళీ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలి. ధాన్యం తెచ్చి 10 రోజులైంది. వర్షానికి తడుస్తుంది. ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలి.

–కాసారి భాస్కర్, జూలూరు, భూదాన్‌పోచంపల్లి

### ఇంకా ఎన్ని రోజులు పడుతుందో..



పది రోజుల కిందట వడ్లు తెచ్చిన. రోజూ ఆరబెడుతున్న. మంగళవారం రాత్రి కురిసన వానకు ధాన్యం తడిసింది. నా ధాన్యం కాంటా వేసేందుకు ఇంకా ఎన్ని రోజులు పడుతుందో అర్థం కావడం లేదు. నా కన్నా 20 రోజుల ముందు తెచ్చిన వాళ్లవి కూడా తూకం వేయలేదు. మిల్లుల నుంచి లారీలు రావడం లేదంటున్నరు. ప్రభుత్వం స్పందించి వెంటనే తూకాలు వేయించాలి.

–నారెడ్డి అంజిరెడ్డి, దామెర, చౌటుప్పల్

## వర్ష బీభత్సం.. పంట నష్టం

- ఈదురుగాలుల వానకు నేలరాలిన మామిడి
- తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు, అధికారులు

తుర్కపల్లి, మే 8 : మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి ఈదురుగాలులతో కురిసిన వర్షానికి తుర్కపల్లికి చెందిన రైతులు పడాల చంద్రం, యాకూబ్, షరీఫ్‌కు చెందిన మామిడి తోటల్లో మామిడికాయలు నేలరాలాయి. అలాగే పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షానికి తడిసింది.

### తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి : ఇంద్రారెడ్డి

ఆత్మకూరు(ఎం) : అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని మాజీ రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్ కోరె భిక్షపతి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేశాడని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, నాయకులు ధనలక్ష్మి, వెంకన్న, అరుణ, నర్సిరెడ్డి, రాజు, రాంబాబు, అశోక్ పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

ఆలేరు రూరల్ : మండలంలోని కొలనుపాకలో తడిసిన ధాన్యాన్ని బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, చిరబోయిన మల్లేశ్, జంగ స్వామి, మామిడాల అంజయ్య, అన్‌రెడ్డి రఘుపతిరెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలో దెబ్బతిన్న పంటలను ఏఓ దీప్తి ఉద్యానవన శాఖ క్లస్టర్ అధికారి సైదులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో 81ఎకరాల్లో మామిడి, 2 ఎకరాల్లో నిమ్మ, 23 ఎకరాల్లో వరికి నష్టం వాటిల్లిందని తెలిపారు.

రామన్నపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని బుధవారం సీపీఎం నాయకులు పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని షరతుల్లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూరెళ్ల నర్సింహాచారి, గన్నెబోయిన విజయభాస్కర్, మేడబోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మానర్సింహ, బాబూరావు, రమేశ్, స్వామి పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : సబ్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తుర్కపల్లిలో నేలరాలిన మామిడిని చూపుతున్న రైతు షరీఫ్



ఆలేరు రూరల్ : కొలనుపాకలో దెబ్బతిన్న మామిడి తోటను పరిశీలిస్తున్న ఏఓ దీప్తి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జెండగే, హాజరైన అధికారులు

## పోలింగ్ పక్రియను క్షుణ్ణంగా గమనించాలి

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, మే 8 : మే 13న పోలింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్‌కు చెందిన 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు క్షేత్రస్థాయిలో పోలింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని, జనరల్ అబ్జర్వర్‌కు సకాలంలో రిపోర్టులు సమర్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉన్నాయా? లేదా పరిశీలించాలని, మాక్ పోల్, ఈవీఎంల సీల్, పోలింగ్ ఏజెంట్ల వివరాలు, 17–ఏ రిజిస్టర్ల నిర్వహణ, పోలింగ్ పూర్తయ్యేంత వరకు జరిగే ప్రక్రియపై నివేదికలు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి ట్రైనర్లు నర్సింహారెడ్డి, హరినాథరెడ్డి, మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

### 11నుంచి వైన్‌షాపులు బంద్ : కలెక్టర్

భువనగిరి కలెక్టరేట్, మే 8 : ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ పురస్కరించుకొని 11 వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు, అలాగే జూన్ 4న కౌంటింగ్ పూర్తయ్యే వరకు వరకు జిల్లాలో అన్ని వైన్‌షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు బంద్ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండగే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ అన్ని షాపులను బంద్ చేయనున్నట్లు తెలిపారు. నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే 1951 ప్రజా ప్రాతినిథ్యం చట్టం–135 సీ సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మకూరు(ఎం)మండలం కప్రాయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002–2003 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు బుధవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.